www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -147 బుధవారం 7 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -7 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545





## తెలంగాణ అంటేనే

# పెట్టుబడుల అడ్డా

- ●అమెరికాలో బిజీగా సిఎం రేవంత్
- ●పలు కంపెనీలతో ఒప్పందాలు
- ● తెలంగాణ లో ఆర్సీసియం
- ● కంపెనీ కార్యకలాపాలు
- ●ప్రతినిధులతో అధికారుల ఒప్పందం

**(హైదరాబాద్)ఆగస్టు 6,ప్రజావినికిడి,:** టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

మిగతా 2లో.

## అక్రిడిటేషన్‌లో

## ఏబీసీడీ కేటగిరీలేంటీ?



- ● అక్రెడిటేషన్ విధానంపై హైకోర్టు సీరియస్
- ● జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు
- ● రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టేసిన ధర్మాసనం
- ● షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు
- ● రెండు నెలల్లో మార్గదర్శకాలు రూపొందించాలి
- ●పారదర్శకంగా, హేతుబద్ధంగా ఉండాలని ప్రభుత్వానికి సూచన

2లో.

## పంద్రాగస్టున రూ.2లక్షల రుణమాఫీ



2లో.

వైరాలో సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

## వరంగల్ సమగ్ర అభివృద్ధికి

# ప్రత్యేక చర్యలు



- ● ఈ నెలలోనే నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభిస్తాం
- ● ఆగమ శాస్త్ర ప్రకారం భద్రకాళీ దేవస్థానం అభివృద్ధి
- ● టెక్స్ టైల్ పార్కులో కంపెనీల ఏర్పాటు, ఉద్యోగ కల్పనపై సమీక్ష
- ● మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు
- ● వరంగల్ జిల్లా నగర అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో.




## ఆదేశాలిచ్చేదాకా చర్య తీసుకోరా

2లో.

ఎమ్మెల్యే ఫిరాయింపులపై విచారణ

పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ప్రశ్న

## రుణమాఫీ కాలేదని రైతుల ఫోన్లు : కిషన్ రెడ్డి

2లో.



రుణమాఫీపై కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్న కిషన్ రెడ్డి

రుణమాఫీకి ప్రాతిపదిక ఏమిటో రైతులకు తెలియడం లేదు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శ

# మెడికల్ సీట్ల రగడ

**జీవో నెం.114లోని 9-12 వరకు చదివిన వారిని స్థానికులుగానే పరిగణిస్తామని దామోదర రాజనర్సింహ వెల్లడి**

**మెడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా మెడిసిన్ సీట్ల విషయంలో లోకల్ సమస్యఎక్స్ వేదికగా కెటిఆర్ ప్రశ్న**

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రజావినికిడి,:** తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ ప్రవేశాల అంశంలో జీవో నెం.33 వర్తింపుపై మంత్రి దామోదర రాజనర్సింహ నేడు స్పష్టతను ఇచ్చారు. ఇటీవల విడుదల చేసిన జీవో 33పై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఎంబీబీఎస్‌లో ప్రవేశాల జీవోపై స్పందించారు.



మిగతా 2లో.

మెడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా అని కాంగ్రెస్ సర్కార్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా కనిపిస్తున్నదని విమర్శించారు.



# అక్రిడిటేషన్‌లో ఏబీసీడీ కేటగిరీలేంటీ?

## అక్రెడిటేషన్ విధానంపై హైకోర్టు సీరియస్

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రజావినికిడి,:**
చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ మంగళవారం తీర్పు ఇచ్చింది. చిన్న వార్తా పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం సరికాదని హైకోర్టు పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

**విచారణ చేపట్టిన ధర్మాసనం..**
ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న హై కోర్టు 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతా వారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని హై కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ఆదేశాలిచ్చేదాకా చర్య తీసుకోరా

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రజావినికిడి,:**పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలన్న పిటిషన్లపై కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా.. అంటూ హైకోర్టు సోమవారం అడ్వొకేట్ జనరల్ ని ప్రశ్నించింది. ఇప్పటికే నెల గడిచిందని, ఒకవేళ ఇంకో మూడు నెలలు వీటిపై నిర్ణయం వెలువరించక పోతే స్పీకర్ కూడా చర్యలు చేపట్టరా అని అడిగింది. భారాస తరఫున ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్, భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై సోమవారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి మరోసారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నంతవరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా అని న్యాయమూర్తి ప్రశ్నించగా ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి సమాధానమిస్తూ ఇవి రాజ్యాంగపరమైన అంశాలని, వాటిని కోర్టులు దాటవేయలేవని పేర్కొన్నారు. పిటిషనర్లు కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు స్పీకర్‌కు ఫిర్యాదులు ఇచ్చిన వెంటనే హైకోర్టును ఆశ్రయించారన్నారు. వాటిని పరిశీలించడానికి స్పీకర్‌కు తగిన గడువు కూడా ఇవ్వలేదన్నారు. పిటిషనర్లు స్పీకర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ నిర్ణయం తీసుకునేదాకా కోర్టులు జోక్యం చేసుకోజాలవని సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పులను ప్రస్తావించారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తరువాత వాటిని సమీక్షించవచ్చన్నారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. పిటిషన్లను తీసుకోవడానికే స్పీకర్ కార్యాలయం నిరాకరించిందని, హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసిన తరువాత తీసుకుందన్నారు. నెల రోజుల తరువాత కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ట్రైబ్యునల్‌గా స్పీకర్ నిర్దిష్ట గడువులోగా పిటిషన్లను తేల్చాల్సి ఉందన్నారు. వీటిపై మంగళవారం కూడా వాదనలు కొనసాగనున్నాయి.

## రుణమాఫీ కాలేదని రైతుల ఫోన్లు

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రజావినికిడి,:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం జరిగింది. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 'హర్ ఘర్ తిరంగా', స్థానిక సంస్థల ఎన్నిలకపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అలాగే మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలంగాణ ఏర్పాటులో ఆమె కీలక భూమిక పోషించారని అన్నారు. ఇకపోతే భాజపా కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించి కాల్‌సెంటర్ ఏర్పాటు చేశామని కిషన్ రెడ్డి అన్నారు. దీనికి వేల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయి. రుణమాఫీ కాలేదని రైతులు ఫోన్ చేసి చెబుతున్నారు. రుణమాఫీ కాకపోవడంతో వారంతా ఆందోళనలో ఉన్నారు. రుణమాఫీకి ప్రాతిపదిక ఏంటో తెలియట్లేదని రైతులు చెబుతున్నారని అన్నారు. వచ్చే నాలుగన్నరేళ్లు భాజపా నేతలు కష్టపడి పనిచేయాలి. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి 36 శాతం ప్రజలు ఓట్లు వేశారు. ప్రజల తీర్పును సవాలుగా తీసుకొని అంకిత భావంతో పనిచేద్దాం. ఆగస్టు 15న ఎర్రకోటపై 11వ సారి మోదీ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయ నున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## మెడికల్ సీట్ల రగడ

**(మొదటి పేజి తరువాయి)**
9వ తరగతి నుంచి 12 వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులను స్థానికులుగా పరిగణిస్తూ గతంలోనే జీవో (నెం.114) జారీ చేసినట్లు గుర్తు చేశారు 2017 జులై 5న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే ఈ జీవో జారీ చేసిందన్నారు. ఈ జీవో నెం.114లోని 9వ తరగతి నుంచి 12 వరకు చదివిన వారిని స్థానికులుగానే పరిగణించే విధానాన్ని తాము కూడా అమలు చేస్తున్నామని, ఈ జీవోలోని నిబంధననే జీవో నెం.33లోనూ కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే, 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట నాలుగేళ్లు చదివిన వారికి స్థానికత కల్పించే నిబంధన వర్తించదని స్పష్టం చేశారు.
జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు ప్రభుత్వం వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్లే ఉన్నాయని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 9 నుంచి 12 తరగతి వరకు రాష్ట్రంలో చదివిన విద్యార్థులే స్థానికులు అవుతారని ప్రభుత్వం చెబుతున్నదని, దీని ప్రకారం చాలా మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులే తెలంగాణలో లోకల్ అవుతారని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఉన్నందున ఇతర రాష్ట్రాల కు చెందిన విద్యార్థుల చాలా మంది ఇక్కడే విద్యాభ్యాసం చేస్తున్నారని వెల్లడించారు. కొత్త నిబంధనల ప్రకారం వారంతా తెలంగాణలో లోకల్ అవుతారన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లో చదివే మన విద్యార్థులు నాన్ లోకల్ అయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. 2023-24 విద్యాసంవత్సరం వరకు 6 నుంచి 12 తరగతి వరకు నాలుగేండ్లు గరిష్టంగా ఎక్కడ చదివితే అదే స్థానికతగా గుర్తించాం. దాని కారణంగా మన విద్యార్థులు ఇంటర్మీడియేట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికీ వారు లోకల్‌గానే పరిగణించబడే వారు. తాజాగా ప్రభుత్వం చెబుతున్న కొత్త నిబంధనల ప్రకారమైతే వేలాది మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో లోకల్ అవుతారు. దీంతో మన విద్యార్థులు మెడిసిన్ సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా.. గతంలో అనుసరించిన విధానాన్నే అనుసరించాలని డిమాండ్ చేశారు.

# వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

వరంగల్ **ఆగస్టు 6,ప్రజావినికిడి,:**
వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో మంగళవారం వరంగల్ నగర అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిపి సమీక్ష నిర్వహించారు. సుదీర్ఘంగా 4 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ, భద్రకాళి దేవస్థానం, మెగా టెక్స్ టైల్ పార్కు, వరంగల్ ఎయిర్ పోర్టు, నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర అంశాలపై చర్చించారు. అంశాలవారీగా అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధుల, అభిప్రాయాలకు అనుగుణంగానే పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో ఏ మాత్రం రాజీ పడకూడదని చెప్పారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్ట్ ల కోసం రైతు సంతృప్తి చెందేలా మానవీయ కోణంలో భూసేకరణను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ భూసేకరణ కోసం ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన పనులను ఈ యేడాది డిసెంబర్ 31వ, తేదీ లోగా పూర్తి చేసేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కాళోజీ కళాక్షేత్రం పనులను ఈ నెల 20వ, తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. వచ్చే నెలలో పూర్తి చేసిన పనులను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. చారిత్రాత్మక భద్రకాళీ దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మాడవీధుల నిర్మాణంతో పాటు ఆలయం చుట్టూ రాతి బేస్మెంట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు.

### కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పనులు

కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ టెక్స్ టైల్ పార్కులో ఇప్పటి వరకు ఎంతమంది పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు. ఎన్ని కంపెనీలకు ఎంత భూములను కేటాయించారు. ఎన్ని పరిశ్రమలు ప్రారంభయ్యాయి. ఎంతమందికి ఉపాధి కల్పించారు. ఇలాంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేసి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

### అడ్మిషన్లు ఈ ఏడాది నుంచే ప్రారంభించేలా చర్యలు

నర్సంపేట మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు ఈ ఏడాది నుంచే ప్రారంభించేలా చర్యలు తీసుకున్న వైద్యశాఖ అధికారులను మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి సమయం తీసుకుని ఈ నెల 3వ, వారంలో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

**ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండాలి**
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మారుమూల ప్రాంతాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందేలా డాక్టర్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తును ఆదేశించారు. ఈ విషయంలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అవసరమైన భూమిని సేకరించాలి**
ఖమ్మం, వరంగల్ మధ్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. డంపింగ్ యార్డు కోసం అవసరమైన భూమిని సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు వరంగల్ జిల్లా శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, కె.నాగరాజు, బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి హరి చందన, సీడీఎంఏ వి.పి. గౌతమ్ తో పాటు వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా దేవి, పి. ప్రావీణ్య, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, సంబంధిత శాఖల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంటేనే పెట్టుబడుల అడ్డా

**(మొదటి పేజి తరువాయి)**
ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ,



ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్ట్రాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

# పంద్రాగస్టున రూ.2లక్షల రుణమాఫీ

- వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- మాఫీ కానివాళ్లు ఆందోళన చెందొద్దు
- 30 వేల ఖాతాల సాంకేతిక సమస్యలను పరిష్కరించి రుణవిముక్తులను చేస్తాం
- విపక్షాలు కోడిగుడ్డుపై ఈకలు పీకే ప్రయత్నాలు మానుకోవాలి
- ఈ ఖరీఫ్ నుంచే పంటల బీమా అమలు : మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రజావినికిడి,:**
వ్యవసాయరంగానికి సంబంధించి ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తాం. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వైరాలో సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో చివరి విడత రుణమాఫీ ప్రక్రియను ప్రకటించారు. ఇప్పటివరకూ రెండు విడతల్లో రుణమాఫీకి సంబంధించిన వాటిలో సాంకేతికంగా ఇబ్బందుల వల్ల 30 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని వెల్లడించారు. పొరపాట్లు అన్నీ సరి చేసి అర్హులు అందరికీ రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తోందని తెలిపారు. ఎన్ని కష్టాలు ఉన్నా రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. రుణమాఫీ విషయంలో ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.
కొంతమంది రుణమాఫీపై వాట్సాప్ ద్వారా సమస్యలు చెప్పాలని అంటున్నారని ,అదే వాట్సాప్ ద్వారా గతంలో రుణమాఫీ చేయని రైతుల వివరాలు తీసుకుని ఆ రైతులకు రుణామాఫీ చేస్తే బాగుంటుందన్నారు. రైతు రుణమాఫీలో ఏది బాగాలేకపోయినా అందుకు గత ప్రభుత్వమే కారణం అన్నారు.తమ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం కోసం రుణమాఫీకి చేస్తోందన్నారు.కోడిగుడ్డుపై ఈకెలు పీకే ప్రయ్నాలు మానుకోవాలని , లేని పోని విమర్శలతో రైతుల మనోధైర్యాన్ని దెబ్బతీయటం ప్రతిపక్ష పార్టీలకు తగదని సూచించారు.గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తున్నామని వెల్లడించారు. రైతులను రుణాల నుంచి విముక్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాస్‌బుక్ లేకపోయినా, తెల్లకార్డు ద్వారా రుణాలు మాఫీ చేస్తున్నట్లు వెల్లడించారు. మాఫీ కాకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాంకేతిక కారణాల వల్ల కొన్ని రుణాలు మాఫీ కాలేదని,వాటిని పరిష్కరించి రుణమాఫీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.గత ఐదు సంవత్సరాలుగా తీసుకున్న రైతు రుణాలకు సంబంధించి ఖాతాల వివరాలు 32 బ్యాంక్‌లు పంపించాయని, ఇప్పటివరకు రూ.లక్షన్నర వరకు రుణమాఫీ వర్తింపజేశామన్నారు. తాము చెప్పినట్లుగా పూర్తిగా రైతు మాఫీ చేసి తీరుతామని వెల్లడించారు. బ్యాంక్ తప్పిదాలు, ఆధార్ ఖాతాలో తప్పులు, సాంకేతిక సమస్యల వల్ల కొందరి ఖాతాలో డబ్బులు పడలేదన్నారు. అలాంటి వారికి సైతం రుణమాఫీని వర్తించేలా చర్యలు చేపడతామని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు భరోసా ఇచ్చారు.
ఈ సారి వరుణుడు కరుణించాడని ,కృష్ణాబేసిన్‌లో చాలా రోజుల అన్ని ప్రాజెక్టులు పూర్తిగా నిండాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. గోదావరి బేసిన్‌లో కొంత లోటు వుందున్నారు. ఇంకా వర్షాలు కురుస్తాయని వాతావరన శాఖ చెబుతున్నట్టు తెలిపారు. అన్ని పంటలు వేసుకునేందుకు వాతావరణం అనుకూలంగా ఉందన్నారు. రైతులకు అన్ని రకాల విత్తనాలకు లోటు లేకుండా సరఫరా చేశామన్నారు. కేంద్రం కొంత అనాసక్తిగా ఉన్నా ఎరువులకు ఇబ్బంది లేదన్నారు. పంటల బీమా ఈ ఏడాది అమలు చేస్తామని, రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోందని మంత్రి వివరించారు. సాగులో లేని భూములకు పొందిన రైతుబంధు రికవరీ చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని తుమ్మల తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రాజెక్టులు నిండటం వల్ల వ్యవసాయానికి మంచి పరిస్థితులు నెలకొన్నాయని, ఎరువులు, యూరియా పూర్తిస్థాయిలో పంపించాలని కేంద్రాన్ని కోరినట్లు తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం 7 ఆగష్టు 2024

## దుండిగల్ మున్సిపాలిటీలో అడ్డు అదుపు లేని

# అక్రమ నిర్మాణాలు....

**అక్రమ నిర్మాణాలకు చైన్మెన్ ల పూర్తి సహాయ సహకారం..**
**ఉలుకు పలుకు లేని అధికార యంత్రాంగం ..**











ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): అడిగేవాడు లేడు.. బాధ్యత గుర్తుకు రాదు.. పైసా పేకో తమాషా దేకో.. అక్రమ నిర్మాణాలన్నింటిని సక్రమాలు చేస్తాం.. అడిగింది ఇస్తే చాలు.. ఎన్ని అంతస్తులు వేసుకున్న పర్వాలేదు మేమేం పట్టించుకోమండీ... పర్లేదు.. అంటూ దుండిగల్ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వద్ద చైన్మెన్ ల జరిపే దోపిడీ సాక్షాత్కారం అవుతుంది. అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు అక్రమ షెడ్లు నిర్మాణం జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. వందల కొద్ది ఫిర్యాదులు అందిన పత్రికల్లో కథనాలు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో భారీగా ముడుపులు ముట్టినట్టు సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కిందిస్థాయి ఉద్యోగుల చేతివాటం ప్రదర్శించడంతోనే దుండిగల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయల్ల సజావుగా జరుగుతుందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ టౌన్ ప్లానింగ్ అధికారి సంజునా,చైన్ మెన్ తిరుపతికి వార్త కథనాల ద్వారా సమాచారం అందించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం తో నిర్మాణదారులపై ఎంత ప్రేమ ఆప్యాయతో ఉన్నాయో అర్థమవుతుంది. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పచ్చదనం పెంపొందించినపుడే మానవ మనుగడ

### : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 – సుభాష్ నగర్ డివిజన్ లో నిర్వహించిన పచ్చదనం – స్వచ్ఛదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్టును నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తే వాతావరణ కాలుష్యం తగ్గి ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ నర్సింహా, ఏ.ఎమ్.హెచ్.ఓ భార్గవ్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనిది..

### కార్పొరేటర్ కొలుకుల జగన్..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాలలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర ఎంతో కీలకమైనదని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని అవుట్ పోస్ట్ చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, తెలంగాణ యువతలో ఉద్యమ స్ఫూర్తిని నింపి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లో కీలకపాత్ర వహించిన జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,శ్రీనివాస్ చారిబిక్షపతిహనుమాన్ చారి శ్రీనివాస్ చారి,ప్రవీణ్ చారి,వీరాచారి,బ్రహ్మానందం,మనోహర్ చారి,హనుమంతు,సురేష్ రెడ్డి,బాల బ్రహ్మచారి, రైతన్న తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఎం.టి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు వినతి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
షాపూర్ నగర్ హెచ్.ఎం.టి ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల ఇండ్ల స్థలాల మంజూరు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదృష్టికి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యేను కోరారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో హెచ్.ఎం. టి ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని,ఈ విషయాన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.టి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు లక్ష్మణ్, అంజయ్య,కుమార్, మోహన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీహరి,ప్రకాష్, రాజశేఖర్,వెంకట నారాయణ,మధు, సుబ్రహ్మణ్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గాగిల్లాపూర్ లో బీర్ బాటిల్ తో యువకుడి దాడి...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి గాగిల్లాపూర్ లో మద్యం మత్తులో స్నేహితుడు పై బీర్ బాటిల్ తో దాడి చేసిన ఓ యువకుడు. సోమవారం సాయంత్రం గాగిల్లాపూర్ లో ఓ పర్మిట్ రూమ్ లో జరుగుతున్న గొడవకు సర్ది చెప్పడానికి వెల్లిన యువకునికి తీవ్రగాయాలు అయ్యాయి. మద్యం మత్తులో మధు అలాగే సాయి కి మద్య గొడవ జరుగుతుండగా గౌస్ అనే వ్యక్తి సర్ది చెప్పడానికి వెల్లగా వారి మద్య లో ఉన్న గౌస్ కు మెడకు బీర్ బాటిల్ తగిలి మెడ చుట్టూ తెగింది. రక్తం మడుగు లో ఉన్న గౌస్ కుటుంబ సబ్యులకు సమాచారం ఇచ్చి ఆసుపత్రి కి తరలించారు..స్దానికుల సమాచారం తో సంఘటన స్థలం చేరుకొని భాదితుడు గౌస్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసుకొని నిందితులైన సాయి,మధు లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గాయాలైన గౌస్ కు,హాస్పిటల్ లో మెడ కు ఆరు కుట్లు పడ్డాయి. ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న దుండిగల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శంభీపూర్ రాజుకు ఆహ్వానం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సాయి శంభిపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు ని కుటుంబం సమేతంగా కలిసి నూతన గృహప్రవేశానికి రావలిసిందిగా ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కి ఆహ్వానం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ లోని నడిగడ్డ నాగుల ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ నడిగడ్డ నాగుల ఎల్లమ్మ తల్లి నూతన విగ్రహ ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు ముఖ్యఅతిథిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు కామేష్, బాబి,యోగి,కృష్ణ, రఘు,హరిబాబు (సిఎం) తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాలిస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండించండి.

### సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
పాలిస్తీనా పై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను నిరసిస్తూ యుద్ధం ఆపివేయ్యాలని, శాంతిని నెలకొల్పాలని కోరుతూ మంగళవారం షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హోటల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ, పాలిస్తీనాకు శరణార్థులుగా వచ్చిన ఇజ్రాయెల్ దేశస్తులు నేడు పాలిస్తీనా ను మొత్తం భూమిని ఆక్రమించి జాత్యాహంకారంతో మొత్తం పాలిస్తీనా జాతిని అంతం చేస్తామనే లక్ష్యంతో పెద్ద ఎత్తున వారి నివాసాల పై, పాఠశాలలు, ఆసుపత్రుల పై, ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన శరణార్థ శిబిరాల పై బాంబు దాడులు చేయడం అన్యాయమని ఇది కేవలం ఒక్క ప్రాంతానికే పరిమితం కాదని యుద్ధ ప్రభావం మొత్తము ప్రపంచ ప్రజల పై పడుతుందని..కావున ప్రపంచ దేశాలు కలిసి ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను ఆపేల చర్యలు తీసుకోవాలని దానికి భారత దేశం కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా అమెరికా సామ్రాజ్య వాద ఆధిపత్యం కోసం దేశాల మధ్య,ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ యుద్దాలు జరిగేలా ప్రోత్స ఇస్తోంది అని ఆవేదన వ్యక్తంచేశారు. అమెరికా తయారు చేసిన యుద్ధ సామాగ్రిని విక్రయించడం కోసం ప్రపంచంలో ఉన్న దేశాల మధ్య యుద్ధ వాతావరణం సృష్టిస్తూ తమ చెప్పు చేతుల్లో అణిగిమణిగి ఉన్న దేశాల పంచన చేరి యుద్ధాలను ప్రోత్సహిస్తూ,తమ ఆయుధ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రపంచశాంతికి బంగం కలిగిస్తు ప్రపంచ దేశాలపై పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐలపురం రాజశేఖర్ కుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు బి.సత్యం,ఈ. దేవదానం,పి.అంజయ్య,కే.శీను కరుణాకర్,మల్లారెడ్డి, పాషా,దుర్గా నాయక్, శ్రీశైలం యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన,బడుగుబలహీన వర్గాల గళం గద్దర్...

## తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు - ప్రవీణ్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజానాట్యమండలి అధ్యక్షులు దొరవీ బాబు అధ్యక్షతన నిర్వహించిన గద్దర్ సంస్మరణ సభలో జిల్లా సమితి అధ్యక్షులు ప్రవీణ్,మండల సిపిఐ పార్టీ సహాయకార్యదర్శి కత్తుల దుర్గయ్యలు పాల్గొని వారు మాట్లాడుతూ గద్దర్ ఒక శక్తి..ప్రజల పక్షాన నిలిచి తన జీవితం మొత్తం ప్రజా శ్రేయస్సుకై అర్పించిన గొప్ప వ్యక్తి అణగారిన ,బడుగు,బలహీన వర్గాల గొంతుక గద్దర్ అని.. వారి ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతిఒక్కరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.కేవలం వారి పేరు పెట్టుకున్నంతమాత్రాన ప్రతి ఒక్కరూ గద్దర్ కాలేరని వారి త్యాగం ముందు ఎవరైనా బలాదూర్ అని తెలిపారు.వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జగద్గిరిగుట్ట శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి ,ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు దుదిగే రాములు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్,ప్రజానాట్యమండలి మండల ఇంచార్జీ పుజ్జిని హరినాథ్ రావు, సభ్యులు,అభిమానులు నర్సాగౌడ్,నాగేష్చారి,శివారెడ్డి,మల్లారెడ్డి,షోరెడ్డి,శ్రీనివాసరెడ్డి,నరసింహ,నారాయణగౌడ్,శంకర్,లక్ష్మ ణ్,నర్సయ్య,ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ రావుల శేషగిరి...




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని మలిదశ తెలంగాణ ఉద్యమానికి చుక్కాని తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని గాజులరామారం డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత,రచ్చ చక్రధర్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు సింగారం మల్లేష్, జిల్లా ఓబీసీ మార్చ కార్యదర్శి లకోజి మురళీకృష్ణ కాలనీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి యాదిరెడ్డి నాగభూషణం గోపాలకృష్ణ ధ్యాని కృష్ణారెడ్డి సత్యనారాయణ బాలాజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి:శంభీపూర్ క్రిష్ణ..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,కాలనీ సభ్యులు,సంఘ సభ్యులు మంగళ వారం కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు, మరియు పలు సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.. పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులను త్వరలోనే చేపడుతామన్నారు. అనంతరం చర్చ్ గాగిల్లాపూర్ 214లో నూతన మహిళా భవనము ఏర్పాటు చేయాలని మహిళలు వినతి పత్రం అందజేశారు.



## గాజులరామారం హైడ్రా ఆధ్వర్యంలో

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలు..

### హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఆదేశాలతో అక్రమ నిర్మాణాలు నేలమట్టం..


ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హైడ్రా ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు.హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఆదేశాల మేరకు గాజులరామరం సర్కిల్ దేవేందర్ నగర్ లోని సర్వేనెంబర్ 329,342 లోపల ప్రభుత్వ స్థలాలలో వెలిసిన అక్రమ కట్టడాలను భారీ పోలీసుల బలకాల మధ్య భారీ కూల్చి వేతలు చేసిన అధికారులు.ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలను చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై కఠిన శిక్షలు అమలు చేస్తామని అధికారులు ఆదేశించారు.



# శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం..

## కారు సీట్లో తెగిపడిన తల..

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు..



ప్రజావినికిడి, (శంషాబాద్):ఆగస్టు 6, శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొట్టింది.కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో వ్యక్తి కారు అద్దంలో ఇరుక్కుపోయాడు. ప్రమాదం అనంతరం కారు ఆగకుండా లాక్కొని పోవడంతో మెడ తెగిపడింది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న తోట్ల అంజయ్య (40) ను కారు ఢీకొట్టడంతో అద్దంలో ఇరుక్కుపోయాడు. ప్రమాదంలో కారు వెనకాల సీట్ లో మృతుడి తల తెగిపడింది.మృతుడు శంషాబాద్ గ్రామానికి చెందిన అంజయ్యగా పోలీసులు గుర్తించారు.

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.తొట్ల లక్ష్మయ్య తండ్రి అంజయ్య వయస్సు 40 సంవత్సరాలు, కార్మికుడు ముదిరాజ్, కొత్వాల్గూడ నివాసి నాలుగు రోజుల క్రితం తన తండ్రి తొట్ల అంజయ్య తండ్రి పోచయ్య, వయస్సు 65 సంవత్సరాలు, కొత్వాల్గూడ గ్రామం నుండి



ఊట్పల్లి గ్రామంలోని తన తమ్ముడు పాపయ్య ఇంటికి వచ్చాడు 05 న నాడు అంజయ్య పాపయ్య ఇంటి నుండి బయలుదేరి తొండుపల్లి గ్రామ పరిధిలోని ఓఆర్ఆర్ రోడ్డులో నడిచి దాటుతుండగా ఓఆర్ఆర్ ఇంతలో తొండుపల్లి నుండి తుక్కుగూడ రోడ్డుకు వెళ్తున్న ఒక కారు నెం టి ఎస్ 07ఎఫ్ ఎల్ 9546 ఆ కారు డ్రైవర్ తన కారును అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి అంజయ్య కు టక్కరించగా తొట్ల అంజయ్య కు తలకు తీవ్ర రక్త గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు.

# ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా..

### విద్యార్థులకు త్రుటిలో తప్పిన ప్రాణాపాయం... పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగస్ట్ 6,
రాజేంద్రనగర్ మండల్ మైలార్దేవ్పల్లి పీ.ఎస్. పరిధిలోని కాటేదాన్లో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. త్రుటిలో చిన్నారులకు




ప్రాణాపాయం తప్పింది. కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీ మణికంఠ హిల్స్ వద్ద ఈ ప్రమాదం జరిగింది.వంపుగా ఉన్న ప్రాంతంలో డ్రైవర్ బస్సును నిలపగా.. స్కూల్ అయిపోగానే చిన్నారులు బస్సు ఎక్కారు.వంపులోకి బస్సు మెల్లగా కదిలింది.ఓ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బస్సు బోల్తా పడింది. బస్సులో ఉన్న చిన్నారులకు గాయాలు కాగా.. పాఠశాల యాజమాన్యం సమీపంలోని ఆస్పత్రులకు




తరలించింది.ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 40 మంది విద్యార్థులు ఉండగా.. 30 మంది చిన్నారులకు గాయాలైనట్లు తెలుస్తోంది. బ్రేక్ ఫెయిల్ కావడంతోనే బస్సు అదుపు తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు, అధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

## జిహెచ్ఎంసి డిసి తో నాగోల్ జైపూరి కాలనీ అధ్యక్షుడు శ్యామల యాదగిరి పలు సమస్యల పైన వినతి..



జిహెచ్ఎంసి డిసి టి.యాదయ్య నాగోల్ జైపూరి కాలనీకి విచ్చేయడం జరిగినది.కాలనీ అధ్యక్షులు శ్యామల యాదగిరి కాలనీ లోని పలు సమస్యల గురించి వారికి (కుక్కల బెడద,దోమల సమస్య,పార్క్ డెవలప్మెంట్,తక్షణమే గేట్ ఏర్పాటు చేస్తానని అన్నారు.దాంతోపాటు పార్కులో చెట్లు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయాలని అన్నారు. కాలనీలో పలుచోట్ల చేత్తకుప్పలు ఎత్తించాలని స్ట్రీట్ లైట్ ల గురించి) వారికి వివరించడం జరిగినది. వారు త్వరలోనే కాలనీలో ఉన్న సమస్యలని పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆఫీసర్లు పాల్గొన్నారు. వారితోపాటు తమ సిబ్బంది పాల్గొనడం జరిగింది అలాగే కాలనీ వ్యాపార అసోసియేషన్ సభ్యులు రాహుల్ వేణుగోపాలకృష్ణ శివకుమార్ నరసింహ మాధవి పద్మ పాండు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపేట డివిజన్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో

## ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ సుజాత స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..





ప్రజావినికిడి,(కొత్తపేట):
పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రుల ఫిర్యాదుల మేరకు పిల్లలకు మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని భోజనం చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని ఫుడ్ పాయిజన్ అవుతున్నాయని తెలియజేయడంతో వెంటనే స్థానిక కార్పొరేటర్ అలాగే సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత పాఠశాలలో తనిఖీ చేశారు.అనంతరం పాఠశాల విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు గత రెండు మూడు రోజుల నుంచి అన్నంలో పురుగులు వస్తున్నాయని వారికి ఉపాధ్యాయులకు వర్కర్లకు చూపించడం కూడా జరిగిందని అయినా మళ్ళీ మళ్ళీ పురుగులు వస్తున్నాయని ఒకరిద్దరి విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కూడా అయిందని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులు పురుగుల అన్నం తిని అనారోగ్యానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.
అన్నంలో పురుగులు వస్తున్న ఎందుకు పట్టించుకోవడంలేదని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే బాధ్యత అందరి మీద ఉందని పాఠశాల హెడ్మాస్టర్ విజేందర్ రెడ్డి ని డిప్యూటీ కమిషనర్ సుజాత కార్పొరేటర్ పవన్ కుమార్ ప్రశ్నించారు. పాఠశాల విద్యార్థులకు సరైనటువంటి భోజనం అందించకపోతే ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులకు జరగరానిది ఏమైనా జరిగితే అందరూ బాధ్యత వహించాల్సి వస్తుందని కఠిన చర్యలు తప్పవని మరల ఇటువంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని వారు తెలియజేశారు.వారితో నాయకులు మంచి రాజేష్,తోట మహేందర్ యాదవ్,గట్టు మహేష్,లావణ్య విజయ తదితరులు వున్నారు.

## స్వచ్ఛదనం – పచ్చదనం అందరి సామాజిక బాధ్యత..

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.. మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి.. మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్..





ప్రజావినికిడి (శంషాబాద్):ఆగస్ట్ 6,
రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛధనం – పచ్చదనం కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని రెండవ రోజు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛధనం – పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అంటూ స్వచ్ఛదనం పచ్చదనం అందరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా పడి పాడి పంటలతో అందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని ప్రకృతిని ప్రేమించడం, ప్రకృతితో కలిసి జీవించడం అలవాటు చేసుకోవాలిని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కమిషనర్ అటవీ క్షేత్ర అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ నూతన ఈ.ఓ.శ్రీమతి ఎన్.లావణ్య..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నూతన ఈ.ఓ.గా నియామకం అయిన శ్రీమతి ఎన్.లావణ్య మంగళవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఇట్టి దేవాలయం అభివృద్ధి కోసం తప్పకుండా నా యొక్క సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఛాతిరి మధుసాగర్,అంజిరెడ్డి,సురేందర్ రెడ్డి,చీర తిరుమల్,సురేష్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్,సతీష్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,కిరణ్ కుమార్ గుప్త,మేకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఫుడ్ పాయిజన్..

### తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన కార్మికులు..

### మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం నేతలు ఎన్ రాజు,శీను నాయక్ డిమాండ్..

### ఫుడ్ శాంపిల్ సేకరించినట్టు మున్సిపల్ కమిషనర్ వెంకన్న వెల్లడి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణంలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాల్లో భాగంగా అపశృతి చోటుచేసుకుంది. మధ్యాహ్న భోజనం సమయంలో మునిసిపాలిటీ ఏర్పాటు వారు చేసిన భోజనాన్ని చేసిన కార్మికులు 13 మంది అస్వస్థతకు గురయ్యారు.వారిని వెంటనే ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. స్థానికంగా నాగన్న క్యాటరింగ్ కు ఆర్డర్ చేసిన మున్సిపాలిటీ అధికారులు ఎప్పటిలాగే భోజనాలను తెప్పించారు.అయితే వారు భోజనం చేశాక వాంతులు విరేచనాలు అవుతుండడంతో ఖంగుతున్నారు. స్థానిక సిపిఎం,సిఐటియు నాయకులు రాజు,శ్రీను నాయక్ తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని కార్మికులను ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి చేర్చినట్టు చెప్పారు.ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్నను వివరణ కోరగా మధ్యాహ్నం కార్మికుల కోసం భోజనాలు తెప్పించామని ఎప్పటిలాగే నాగన్న క్యాటరింగ్ కు సంబంధించి ఆర్డర్ ఇచ్చామని చెప్పారు. ఏం జరిగిందో తెలియదు కానీ ఈ భోజనం చేసిన తర్వాత కార్మికులకు కొంత అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ప్రస్తుతం భోజనానికి సంబంధించిన శాంపిల్స్ కూడా సేకరించామని వాటిని ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. భోజనంలో ఏదైనా జరిగిందా లేక పచ్చదనం స్వచ్ఛదనంలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ ఎక్కువగా చల్లడం పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం వల్ల కూడా కొంత పరిశుభ్రత లేకుండా ఏమైనా జరిగిందా? అనే కోణంలో విచారణ చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న తెలిపారు.భోజనం నాసిరకమని తెలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం నేత ఎన్ రాజు మీడియాతో మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులను నాణ్యమైన వైద్యం అందించే విధంగా కార్పొరేట్ ఆసుపత్రికి తరలించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సరైన వైద్యమందకపోతే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

## షాద్ నగర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అత్యుత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక కౌన్సిలర్ నడి కూడా సరితా యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీ,అంజయ్య కాలనీలలో 25 లక్షల మున్సిపాలిటీ సాధారణ నిధులతో సిసి రోడ్లు,ఓపెన్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోనే షాద్ నగర్ మున్సిపాలిటీకి అధిక నిధులు కేటాయించి, అత్యుత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న,ఏఈ రాయుడు,కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, చెన్నయ్య,తిరుపతి రెడ్డి,బాబర్ ఖాన్, దంగు శ్రీనివాస్ యాదవ్,రాజేందర్ రెడ్డి, నడికూడ యాదగిరి యాదవ్, రాములు ముదిరాజ్, బస్వం,విజయ్ కుమార్, శ్రీశైలం గౌడ్, నరసింహులు యాదవ్, ఆలీ,ప్రవీణ్,పైలయ్య, నల్లమోని శ్రీధర్,అర్జున్ లక్ష్మణ్,రమేష్,స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, అనురాధ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహిళను హింసించిన పోలీసులను విధుల నుంచి తొలగించాలి..

### కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ డిమాండ్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో దళిత మహిళను విచారణ పేరుతో హింసించిన పోలీసులను విధుల నుంచి డిజిపి జితేందర్ తొలగించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ డిమాండ్ చేశారు.సోమవారం ఆమె బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంద్ర శోభన్ మాట్లాడుతూ, రాత్రివేళ దళిత మహిళను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రాత్రి రెండు గంటల వరకు ఆమెను నేరం ఒప్పుకోమని చిత్రవధ చేశారన్నారు. బాధితురాలు నేరం ఒప్పుకునేలా భర్త కుమారుడిని కూడా పోలీసులు హింసించారని,ఆమె స్పృహ తప్పి పడిపోవడంతో అక్రమంగా కేసు పెట్టిన వ్యక్తి తన కారులో అర్ధరాత్రి ఆమె ఇంటి వద్ద వదిలేశారని తెలిపారు.ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బాధితురాలని బెదిరించారని,సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఇంద్ర శోభన్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలను పోలీసులు విచారణ పేరిట హింసించడం తగదన్నారు.ప్రభుత్వం తరపున బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తానని ఇంద్ర శోభన్ చెప్పారు.

# ఎన్టీఆర్..ప్రశాంత్ నీల్ మూవీకి 9న ముహూర్తం



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్ట్ దేవరతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన చుట్టమ్మలె సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తోంది. సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తారక్ మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత తాజాగా ఈ భారీ సినిమాకు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతూ అభిమానులను ఖుషీ చేస్తోంది. తారక్ ఎన్టీఆర్ 31 సినిమా లాంచింగ్‌కు ముహూర్తం ఖరారైంది. ఈ మూవీని ఆగస్టు 9న ఘనంగా ప్రారంభించేందుకు రెడీ అయ్యారు మేకర్స్. ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే ఆన్‌లైన్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ప్రశాంత్ నీల్ సలార్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడని తెలిసిందే. ప్రస్తుతానికి ఈ ప్రాంచైజీ ప్రాజెక్ట్ సీక్వెల్ సలార్ 2పై ఫోకస్ పెట్టాడని ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. తారక్ కూడా దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాల షూటింగ్‌పై క్లారిటీ వచ్చిన తర్వాత ఎన్టీఆర్ 31 రెగ్యులర్ షూటింగ్ షెడ్యూల్ పై స్పష్టత రానుందని తెలుస్తోంది.

# పోలీస్‌గా విశ్వక్‌సేన్ కొత్త మూవీ




టాలీవుడ్ హీరో విష్వక్ సేన్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. రెండు చిత్రాలు సెట్స్‌పై ఉండగా.. తాజాగా మరో ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. విఎస్13 వర్కింగ్ టైటిల్‌తో ఓ పోస్టర్ విడుదల చేశారు. శ్రీధర్ గంట దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. 'కాంతార' మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ దీనికి స్వరాలు అందించనున్నారు. పోస్టర్ చూస్తే ఇందులో విష్వక్ పోలీస్‌గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం విష్వక్ రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో 'మెకానిక్ రాకీ'లో నటిస్తున్నారు. రాకీగా ఆయన మాస్ లుక్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఇది రానుంది. దీనితో పాటు ఇటీవల 'లైలా' అనే కొత్త సినిమాను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయన అమ్మాయిగా కనిపించనున్నారు. రామ్‌నారాయణ్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రమిది. ్ర÷న్ (స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విభిన్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్నట్లు ఈ చిత్రంలో కథానాయిక పాత్రకు కూడా ప్రాధాన్యముందని సమాచారం.



## బాలీవుడ్ రికార్డును తుడిచిపెట్టేసిన ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ'

యువ దర్శకుడు నాగ్ అశ్విన్, ప్రభాస్ కాంబోలో వచ్చిన పౌరాణిక సైన్స్ ఫిక్షన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' కలెక్షన్ల సునామీ కొనసాగుతోంది. వసూళ్ల పరంగా బాక్సాఫీస్ బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తోంది. ఈ మూవీ ఇప్పటికే ఈ ఏడాదిలో అతిపెద్ద హిట్‌గా నిలిచింది కూడా. అలాగే ఉత్తర అమెరికాలో అత్యధిక వసూళ్లు రాబట్టిన విదేశీ చిత్రంగాను మారింది. ఇప్పుడు భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన నాలుగో చిత్రంగాను అవతరించింది. ఇప్పటివరకు ఈ స్థానంలో ఉన్న షారుఖ్ ఖాన్ 'జవాన్' చిత్రాన్ని వెనక్కి నెట్టేసింది.
ఇక భారతీయ సినిమా చరిత్రలో అత్యధిక వసూల్లు కొల్లగొట్టిన 'బాహుబలి2', 'కేజీఎఫ్2', 'ఆర్ఆర్ఆర్' తర్వాత నాలుగో స్థానంలో 'కల్కి..' ఉంది. అంతకుముందు ఈ స్థానంలో ఉన్న 'జవాన్' మూవీ రూ. 640.25 కోట్లు వసూలు చేయగా.. కల్కి ఇప్పటివరకు రూ. 640.30 కోట్లు రాబట్టింది. ఇవాళ ఉదయం, మధ్యాహ్నం షోల నుండి రూ. 15 లక్షలు వసూలు చేయడంతో ఈ చిత్రం కలెక్షన్లు రూ. 640.30 కోట్లకు చేరాయి. దీంతో భారతీయ సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన నాలుగో చిత్రంగా రికార్డుకెక్కింది.కాగా, ఈ సినిమా కొద్ది రోజుల క్రితం ప్రపంచవ్యాప్తంగా రూ.1100 కోట్ల మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సినిమా అభిమానుల కోసం మేకర్స్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించారు. ఈ నెల 2 నుండి 9 వరకు కేవలం 100 రూపాయలకే టిక్కెట్‌లను విక్రయించనున్నట్లు తెలిపారు.



## శివాని రాజశేఖర్.. వ్వాటే గ్లామర్ డోస్

*టాలీవుడ్ లో సెలబ్రెటీల వారసత్వంతో హీరోయిన్స్ గా అడుగుపెట్టి సక్సెస్ అయిన వారు ఎవ్వరూ కనిపించరు. బాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ తల్లిదండ్రులు కూడా ఒకప్పటి స్టార్స్ గా ఉన్నవారే. తల్లిదండ్రుల వారసత్వంతో నటీమణులుగా ఎంట్రీ ఇచ్చి తరువాత సూపర్ సక్సెస్ అయిన వారు చాలామంది కనిపిస్తారు. ఇక తెలుగులో చాలా మంది బ్యూటీస్ ఈ మధ్య యాక్టింగ్ ని కెరియర్ ఎంచుకుంటున్నారు. కానీ సెలబ్రెటీ కుటుంబాల నుంచి హీరోయిన్స్ గా అడుగుపెడుతున్నవారు మాత్రం తక్కువ మంది కనిపిస్తారు. అక్కినేని ఫ్యామిలీ నుంచి సుప్రియ నటిగా ఎంట్రీ ఇచ్చి అక్కడమ్మాయి ఇక్కడబ్బాయి సినిమాలో నటించింది. తరువాత చాలా ఏళ్ళు గ్యాప్ తీసుకొని గూఢచారి సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. సూపర్ స్టార్ కృష్ణ వారసురాలిగా మంజుల నటిగా అడుగుపెట్టింది. అయితే ఎక్కువ సినిమాలు చేయలేదు. మెగా ఫ్యామిలీ నుంచి నిహారిక కొణెదల హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆశించిన స్థాయిలో సక్సెస్ లు అందుకోలేదు. రాజశేఖర్, జీవిత నట వారసులుగా వారి కూతుళ్లు శివాని, శివాత్మిక టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. శివాని రాజశేఖర్ పెళ్లి సందడి సినిమాలో చిన్న రోల్ లో నటించింది. రోషన్ హీరోగా ఈ మూవీ తెరకెక్కింది. అద్భుతం మూవీతో పూర్తిస్థాయి హీరోయిన్ గా శివాని కెరియర్ స్టార్ట్ చేసింది. అక్కడి నుంచి రెగ్యులర్ గా మూవీస్ చేస్తూనే వస్తోంది. తమిళంలో రెండు సినిమాలలో శివాని రాజశేఖర్ నటించింది. గత ఏడాది కోట బొమ్మాళి పీఎస్ సినిమాతో సక్సెస్ అందుకున్న శివాని ఈ ఏడాది వింధ్య వాసుల అహం మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇప్పటి వరకు చేసిన సినిమాలతో శివాని నటిగా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. గ్లామర్ విషయంలో లిమిటేషన్ పెట్టుకున్న ట్రెడిషనల్ కాస్ట్యూమ్స్ లో కూడా అందంగా కనిపించొచ్చని ఆమె ఫోటోషూట్ లు చూస్తుంటే తెలుస్తుంది. ఇన్ స్టాగ్రామ్ లో శివాని చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంటుంది.*




# మెగా ఫ్యామిలీ జోరు మీదుంది: నీహారిక

ఈ ఏడాది మెగా కుటుంబానికి అద్భుతంగా ఉందని మెగా డాటర్ నిహారిక కొణిదెల అన్నారు. ఆమె నిర్మాతగా వ్యవహరించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు' కొత్త నటులతో దర్శకుడు యదువంశీ తెరకెక్కించారు. ఆగస్టు 9న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేదికపై నిహారిక మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సంవత్సరం మా కుటుంబానికి అద్భుతంగా ఉంది. మా చరణ్ అన్న సినిమా ఆస్కార్స్‌కు వెళ్లింది. మా పెదనాన్నకు (చిరంజీవి) పద్మవిభూషణ్ వచ్చింది. మా బాబాయి (పవన్ కల్యాణ్) డిప్యూటీ సీఎం అయ్యారు. అలాగే నేను కూడా నిర్మాతగా నా ఫస్ట్ సినిమాతో వస్తున్నాను. ఇలానే మీ అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'మా అన్నయ్య వరుణ్‌తేజ్ నాకెప్పుడు సపోర్ట్ చేస్తూ నా వెంటే ఉంటాడు. ప్రపంచంలో అందరూ బాగుండాలని కోరుకునే మా బావ సాయిధరమ్ తేజ్ ఈ వేదికపై ఉండడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం తర్వాత దర్శకుడు వంశీ పేరు ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తుంది. ప్రేక్షకులకు పరిచయం ఉన్న నటీనటులను పెట్టాలి అని అనుకున్నా. కొత్తవారితో చేద్దామని వంశీ అన్నారు. కానీ, ఇప్పుడు 15 మంది టాలెంట్ ఉన్న కొత్త యాక్టర్స్‌ను ఇండస్ట్రీకి ఇచ్చాననే తృప్తిని మీరు నాకు ఇచ్చారు. సాయి కుమార్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఆగస్టు 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ ఏడాది సక్సెస్‌లాగే సినిమాను కూడా హిట్ చేయాలని కోరుతున్నా. మీ అందరికీ నచ్చుతుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. ఇది అతి విశ్వాసం కాదు' అని అన్నారు.





Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# అందరి హృదయాల్లో చెరగని ముద్ర ప్రొఫెసర్ జయశంకర్..

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..

## తెలంగాణ భవన్ లో ప్రొఫెసర్ జయశంకర్ వేడుకల్లో హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఉద్యమకారుడి నుంచి మహోపాధ్యాయుడి దాకా.. ఎన్ని ఆటు పోట్లు ఎదురొచ్చినా.. ఎన్నెన్నో కుట్రల కత్తులు దూసినా..వెన్ను చూపలేదనీ వెనకడుగు వేయలేదనీ మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.తెలంగాణ భవన్ హైదరాబాద్ లో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులతో కలిసి హాజరయ్యారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,ప్రొఫెసర్ జయశంకర్ సార్ మొదట ఒంటరైనా తన గళం విప్పారనీ ఎలుగెత్తిన నినాదం ఆపలేదని అన్నారు.తెలంగాణ స్వరాష్ట్ర కలల జెండాను.. భవిష్యత్ అజెండాను వదలలేదనీ తెలంగాణే శ్వాసగా.. తెలంగాణే ధ్యాసగా.. తెలంగాణ లక్ష్యంగా బతికారని కొనియాడారు.కోట్లాది సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారనీ సాకారం అయ్యేదాకా బతికించారన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ స్వరాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. తన జీవితం అంకితం చేసిన పోరాట యోధుడని ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ప్రజలను ముందుకు నడిపారన్నారు. ప్రత్యేక రాష్ట్ర కాంక్షను నిత్యనూతనంగా ఊపిరిలూదారని తెలంగాణ గుండెలో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఆయన నిరంతర కృషి, దృఢసంకల్పాన్ని ఎన్నటికీ మరువరని స్వరాష్ట్ర పోరులో ఉద్యమకారుడి నుంచి మహోపాధ్యాయుడి దాకా సార్ ప్రస్థానం అంచలంచెలుగా కొనసాగించారన్నారు. మొత్తంగా తెలంగాణ స్వరాష్ట్ర కలకు దిక్సూచిగా నిలిచారన్నారు. దశాబ్దాల స్వరాష్ట్ర భావజాలం వ్యాపింపజేశారన్నారు. భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా తన సంకల్పబలంతో నిర్విరామంగా అలుపెరుగని పోరు సాగించారన్నారు. ఎప్పటికప్పుడు తన ఆశయాలు, ఆలోచనలకు పదును పెడుతూ,స్వరాష్ట్ర సాధనకు ఆయువుపట్టుగా నిలిచారనీ అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశారని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.

# హాజిపల్లి- షాద్ నగర్ రోడ్డు విస్తరణను చేపట్టండి

## :ఎమ్మెల్యే శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణం నుండి పరిగి రోడ్ హనుమాన్ దేవాలయం నుంచి వెంకటరమణ కాలనీ మీదుగా హాజిపల్లి, కిషన్ నగర్ వరకు గల రోడ్డును డబుల్ లైన్ గా విస్తరించి అభివృద్ధితోపాటు ప్రమాదాలను నివారించాలని హాజిపల్లి గ్రామస్తులు శ్రీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కోరారు. గ్రామ యువ నాయకుడు ఇసు నాతి గంగాధర్ ఆధ్వర్యంలో గ్రామ యువజన సంఘం నాయకులు యువతతో పాటు గ్రామస్తులు హాజిపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీశైలం,షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శ్రీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.
కిషన్ నగర్ నుంచి అటువరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయ్యి సంవత్సరాలు గడిచిన షాద్నగర్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న హాజిపల్లి -కిషన్ నగర్ వరకు రోడ్డు పనులు నిలిచిపోవడం ఇబ్బందిగా ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ రోడ్డు మీదుగా నిత్యం పలు గ్రామాలకు వేలాదిగా వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయని తెలిపారు.5.5 కిలో మీటర్ల రహదారిని విస్తరణ చేయకపోవడంతో పలు ప్రమాదాలు జరిగి యువకులు మృత్యువాత పడుతున్నారని పలువురు క్షతగాత్రులు అవుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# రక్త దానమే మహా దానం..

## చెట్లను నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

## బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వివిధ కార్యక్రమాలు






ప్రజావినికిడి,(షాద్ నగర్):
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం రోజు కిషన్ నగర్ శివాలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం, వేద పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. తరువాత గత పది సంవత్సరాలనుండి నిర్వహిస్తున్న రక్త దాన కార్యక్రమాన్ని బుధవారంరోజు శ్రీవర్ధన్ రెడ్డి గృహం నందు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి కొప్పు భాష పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అదేవిదంగా షాద్ నగర్ పట్టణం శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,అందరూ మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు.రక్తం దానమే మహాదానమని అన్నారు.వెనుకబడిన వర్గాల ప్రజలకు ఏదో ఒక విధంగా ఆదుకోవాలని,పుస్తకాలు పంపిణి చేయడం ఇలాంటి కార్యక్రమాలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి,అందే బాబయ్య,ప్యాట అశోక్,చెట్ల వెంకటేష్ ,హరీ భూషణ్ మల్చలం రాము,హరీష్ ముదిరాజ్ ,శ్రీనివాస్ చారి,బోయ కుర్మయ్య ,వెంకటేష్ యాదవ్,సందీప్ యాదవ్,తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోదావరి రెండో దశకు గ్రీన్ సిగ్నల్

## హైదరాబాద్ మహా నగర తాగునీటి అవసరాలు మరింత మెరుగు



**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రజావినికిడి,:**
రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నగర ప్రజలకు తీపి కబురు చెప్పింది. హైదరాబాద్ మహా నగర తాగునీటి అవసరాలు మరింత మెరుగు పర్చేందుకు గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ జీవో నెంబరు 345 జారీ చేశారు. గోదావరి రెండో దశ పనులకు రూ.5560 కోట్లు కేటాయించింది. ఈ పథకం ద్వారా నగరానికి అదనపు జలాలను తరలించడంతో పాటు.. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర జలాశయాల్ని పునరుజ్జీవం చేయనుంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో పనులు పూర్తి చేయనుంది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. 2030వ సంవత్సరం వరకు నీటి అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని 170 ఎంజీడీల అదనపు జలాల్ని సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నది నుంచి మొత్తం 30 టీఎంసీల నీరు వాడుకునే వెసులుబాటు ఉండటంతో.. అదనపు జలాల కోసం గోదావరి ప్రాజెక్టు ఫేజ్-2ను చేపట్టాలని నిర్ణయించింది.2030వ సంవత్సరం వరకు.. హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 750 ఎంజీడీలకు పెరుగుతుంది. 2050 నాటికి ఈ సంఖ్య 1014 ఎంజీడీలుగా ఉండనుంది. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించింది. గోదావరి డ్రికింగ్ వాటర్ సప్లై పథకం ఫేజ్-1 కింద నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా పథకం రెండో దశ ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 15 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 15 టీఎంసీల్లో 10 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా మూసీ ప్రక్షాళనలో భాగంగా జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు లాభాలున్నాయి. ఒకటి హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం. రెండోది మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం చెయ్యడం. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను వాప్కోస్ కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్ హౌజ్ లు, సబ్ స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్ పూర్ వరకు 3600 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు.అంతే కాకుండా ఘన్ పూర్, శామీర్ పేట్ వద్ద 780 ఎంఎల్డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని ని నిర్మించనున్నారు. ఘన్ పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై స్కీమ్ ఫేజ్ -1 ద్వారా 163 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం 6 నెలల లోపే నగర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ తాగునీటి సరఫరా, మురుగు నీటి శుద్ధికి భారీగా నిధులు కేటాయించింది. మొన్న ఎస్టీపీల ప్రాజెక్టు కోసం రూ. 3849.10 కోట్లు కేటాయిస్తే తాజాగా తాగునీటి సరఫరా, మూసీ ప్రక్షాళన, జంట జలాశయాల పునరుజ్జీవం కోసం రూ.5560 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇప్పటిదాకా దాదాపు రూ.9410 కోట్లు కేటాయించింది. గత పదేళ్లలో జలమండలికి ఈ స్థాయిలో నిధులు కేటాయించడం ఇదే తొలిసారి.

# తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

**హైదరాబాదఆగస్టు 6,ప్రజావినికిడి,:** తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది.పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

